యాదగిరీశుడి సేవలో త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి

అమర్‌నాథ్ గౌడ్‌కు స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈఓ భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట, మార్చి24 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని సోమవారం త్రిపుర రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి టి. అమర్‌నాథ్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఆలయ సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ముఖ మండపంలో వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఈఓ భాస్కర్‌రావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

పోచంపల్లిలో తాసీల్దార్ పోస్టు భర్తీ ఎప్పుడో?

● ఇన్‌చార్జి అధికారితో ఇబ్బంది పడుతున్న ప్రజలు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 24 : మండల తాసిల్దార్ పోస్ట్ భర్తీ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబర్ 30న తాసీల్దార్ మహేందర్‌రెడ్డి పదవీ విరమణ పొందారు. నాటి నుంచి ఇప్పటివరకు డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వర్‌రావు ఇన్‌చార్జి తాసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన్‌చార్జి తాసీల్దార్‌కు అదనపు బాధ్యతలతో కొన్ని పనులు జాప్యంగా కొనసాగుతున్నాయి. అధికారుల సమావేశాలు, వారి పనులు పూర్తి చేశాకే రావడంతో ప్రజలు పలు సమస్యలు పరిష్కారం కాక ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోసారి సర్వర్ పని చేయకపోవడంతో రిజిస్ట్రేషన్ కోసం వేచి చూడాల్సి వస్తున్నది. ఉన్నతాధికారులు స్పందించి తాసీల్దార్‌ను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీభిషేకం

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 24 : ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు ఎనలేని కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకుడు నల్ల లక్ష్మణ్‌మాదిగ, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బసవయ్య, పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీనివాస్, నాయకులు యాకరి నర్సింగరావు, శాపాక భిక్షపతి, కుక్క స్వామి, కుక్క కుమార్, వడ్డేపల్లి యాదగిరి, ఎడ్ల లింగస్వామి, తంగడపల్లి భిక్షపతి, యాదగిరి, రవి, నరసింహ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

కక్కిరేణిలో ప్రారంభించని వంతెనను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, మార్చి24 : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం నాయకులు అన్నారు. సీపీఎం ప్రజాచైతన్య పాదయాత్ర రెండో రోజు సోమవారం కక్కిరేణి, ఇస్కిళ్ల, రంగమ్మగూడెం, ఉన్నారం, కుంకుడపాముల, తుర్కపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హన్మంతు, విజయభాస్కర్, వేముల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌పై చర్య తీసుకోవాలని వినతి

బొమ్మల రామారం, మార్చి24 : మండలంలోని మర్యాల గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బాలాజీ స్టోన్ క్రషర్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ మండలకార్యదర్శి అన్నెమైన వెంకటేశ్ ఆధ్వర్యంలో మర్యాల గ్రామస్తులు సోమవారం తాసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. క్రషర్‌లో భారీ స్థాయిలో బ్లాస్టింగ్ నిర్వహించడం వల్ల గ్రామంలో ఇండ్లు పగుళ్లుబారుతున్నాయని తెలిపారు. తక్షణమే రెవెన్యూ అధికారులు ఇండ్లను పరిశీలించి, క్రషర్ మిల్లుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తులు పల్లపు మల్లేశ్, రాంపల్లి వసంత, లావుడియా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖాన వైద్యులపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్, మార్చి24 : చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు గర్భిణిపై దుర్భాషలాడిన ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు మేరకు సోమవారం చౌటుప్పల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన జవ్వాజి సాత్విక తన తల్లిగారి ఇంటికి రెండో ప్రసవం కోసం చౌటుప్పల్‌కు వచ్చింది. ఆరు నెలల నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నది. ఇటీవల ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్తే డాక్టర్లు అలివేలు, శిల్ప, దేవేందర్ దుర్భాషలాడి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. డబ్బులు లేవని చెప్పడంతో ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి నీ గుండె వేగంగా కొట్టుకుంటుందని, ఇక్కడ అయితే నీకు, నీబిడ్డకు ప్రమాదం జరుగవచ్చు అని చెప్పి పంపించారు. దీంతో గర్భిణిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రైవేటు వైద్యులు ఆపరేషన్ చేయడంతో తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం చేయకుండా మానసిక వేదనకు గురి చేస్తున్న వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాత్విక ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : డీపీఓ

కట్టంగూర్, మార్చి 24 : వేసవిలో తాగునీటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేతిపంపులు, లీకేజీలు మరమ్మత్తులు చేసి ప్రజలకు తాగునీరు సక్రమంగా అందించాలన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వేసవి కాలం ముగిసే వరకు గ్రామాల్లో మంచినీటి సమస్యల తలెత్తకుండా చూడాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

లింక్ డాక్యుమెంట్ పోయినవి
రావుల అంజమ్మ, W/o. లింగయ్య, R/o.ఊట్కూరు, మం॥శాలిగౌరారం, నల్లగొండ జిల్లా అను పేరుగల ప్లాటు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.3282/2013 సూర్యాపేట పాత బస్టాండ్ నుండి బాలెంకు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు.
సెల్: 7989983583

NAME CHANGE
I, DEVARAPALLY ANITHA, W/o. DEVARAPALLY MOHAN REDDY (OLD NAME) R/o. H.No.1-30 SURARAM VILLAGE, RAMANNAPET MANDAL YADADRI BHONGIRI DISTRICT, TELANGANA STATE, 508113 I HAVE CHANGED MY NAME AS **BHIMIDI ANITHA,** W/o. DEVARAPALLY MOHAN REDDY (NEW NAME).

లింక్ డాక్యుమెంట్ పోయినవి
ఆవుదొడ్డి గంగమ్మ, D/o. లింగయ్య లేటు, R/o.ఆరెగూడెం, సూర్యాపేట మం॥, సూర్యాపేట జిల్లా అను పేరుగల ప్లాటు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.3282/2013 సూర్యాపేట పాత బస్టాండ్ నుండి బాలెంకు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు
సెల్: 7989983583

పేరు మార్పు
బుగ్గ లింగస్వామి, S/o. నరసింహ నా కుమార్తె అయిన బుగ్గపూర్తి 13 సంవత్సరాలు అర్హత 8వ తరగతి విద్యార్థి R/o. H.No.17-63, గ్రా॥నారాయణగిరి, మం॥భూదాన్‌పోచంపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, నేను నా కుమార్తె పేరును బుగ్గ లాస్యప్రియగా మార్పు చేయడమైనదని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపులి : 9182777636

దోషులకు శిక్ష పడేలా పీపీలు కృషి చేయాలి

● పీపీలతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పీపీని సన్మానిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, మార్చి 24: తప్పు చేసిన దోషులకు శిక్ష పడేలా కృషి చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో పీపీలను సన్మానించిన అనంతరం మాట్లాడారు. ప్రతి కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా చేయటంలో సంబంధిత పోలీస్టేషన్ అధికారులతో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి కూడా బాధ్యత ఉంటుందని తెలిపారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడితే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, దాంతో పాటు పోలీస్ శాఖపై గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. గడిచిన కాలంలో జిల్లా వ్యాప్తంగా ఒకరికి ఉరి శిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆయన అభినందించి ప్రశంశా పత్రాలు అందించారు. కార్యక్రమంలో నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు శివరామ్‌రెడ్డి, రాజశేఖర్ రాజు, పీపీలు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్‌లాల్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

స్థానిక డీపీవోలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని బాదితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 30మంది బాధితులు రాగా ఎస్పీ వారి నుంచి వినతులు స్వీకరించి త్వరలోనే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లకు బదలాయించారు.

పదో తరగతి పరీక్షకు 158 మంది గైర్హాజరు

రామగిరి, మార్చి 24: జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన పదవ తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 158మంది గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు. పరీక్షలకు 18,679 మంది హాజరు కావాల్సి ఉండగా 18,521 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాలను డీఈఓ తనిఖీ చేయగా మిగతా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పోరుబాట

నార్కట్‌పల్లి, మార్చి 24 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఈ నెల 25న తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఐలయ్య పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని వినతి

నకిరేకల్, మార్చి 24 : అధిక చార్జీలు వసూలు చేస్తున్న నకిరేకల్ పట్టణంలోని మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు సోమవారం తాసీల్దార్ జమీరొద్దీన్‌కు వినతిపత్రం అందించారు. వివిధ పార్టీల నాయకులు పల్స శ్రీనివాస్, యాతాకుల అంజయ్య, కాన్షిరాం, జమదగ్ని, సైదులు, అంజయ్య, వేణు, నాగరాజు, రవి, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నిడమనూర్, మార్చి 24: మండలంలోని బంటువారిగూడెం గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు యడవల్లి వల్లభ్‌రెడ్డి, ముంగి శివమారయ్య, ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భార్య మందలించిందని.. అదృశ్యమైన భర్త

మిర్యాలగూడ రూరల్, మార్చి 24 : మద్యం సేవించి ఇంటికొచ్చిన భర్తను భార్య మందలించడంతో ఇంట్లోంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. అవంతీపురం గ్రామానికి చెందిన పర్వతం రమణ ఈ నెల 18న రాత్రి మద్యం సేవించి ఇంటికి రాగా భార్య యశోద మందలించింది. దాంతో రాత్రి 12 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి పోయాడు. అతడి కోసం బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన క్లియో ప్రీమియర్ లీగ్ పోటీలు

విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 24: పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లియో ప్రీమియ్ క్రికెట్ లీగ్ పోటీలు సోమవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో యమర్జింగ్ మైగ్రేషన్ లెవన్, సువర్ణ స్టార్స్ జట్లు పోటీపడగా యమర్జింగ్ మైగ్రేషన్ లెవన్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో గుడిపాటి నవీన్, గుండా మల్లిఖార్జున్, ఎస్ఎస్‌వీ శర్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : సీపీఎం

చిట్యాలలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చిట్యాల, మార్చి 25 : ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు పానుగుళ్ల అచ్చాలు, కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ, నరేశ్, లడే రాములు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి దైద శ్రీను, నాయకులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, కె.భిక్షం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు తిప్పన పరామర్శ

మిర్యాలగూడ రూరల్,మార్చి 24 : మండలంలోని కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నామా అలెగ్జాండర్ అనారోగ్యంతో బాధపడుతుండగా సోమవారం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, చౌగాని భిక్షంగౌడ్, మాజీ సర్పంచ్ జెట్టి లింగయ్య యాదవ్ ఉన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, మార్చి 24: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన కెతావత్ శంకర్‌నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. వారి వెంట డీఏఓ శ్రీనివాస్‌శర్మ, తాసీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, పుష్పలత, సురేశ్, ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఏవో సైదానాయక్, నాయకులు ఉన్నారు.

50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు : ఏఓ

నకిరేకల్/కట్టంగూర్/శాలిగౌరారం/చిట్యాల/చండూరు, మార్చి 24 : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎమ్ఏఎమ్ 2024-25 పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని నకిరేకల్, కట్టంగూర్,శాలిగౌరారం, చిట్యాల, చండూరు మండలాల వ్యవసాయ అధికారులు మహ్మద్ జానిమియా, గిరిప్రసాద్,సౌమ్యశృతి, గిరిబాబు, వి.చంద్రిక సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆసక్తిగల మహిళా రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జత చేసి ఈ నెల 26లోపు ఏఓ కార్యాలయంలో అందించాలని సూచించారు. మహిళల పేరు మీద పాస్‌బుక్ ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు.

ఇసుక రీచ్‌ను నిలిపివేయాలని తాటికోల్ గ్రామస్తుల వినతి

దేవరకొండరూరల్, మార్చి 24 : మండలోని తాటికోల్ గ్రామంలో ఇసుక రీచ్‌ను నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాటికోల్ వాగు నుంచి ఇసుకను తోడడం వల్ల భూగర్భజలాలు అడుగంటి తాగు, సాగునీటి కొరత ఏర్పడుతుందన్నారు. ఇసుక ఆన్‌లైన్ కావటం వల్ల భవిష్యత్‌లో తాటికోల్ గ్రామంలో భూగర్భజలాలు ఇంకి కరువు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే సాండ్ ట్యాక్సీని రద్దు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ సర్పంచ్ మారుపాకల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, బి.గోపాల్‌గౌడ్, పబ్బు సైదులు, పల్స కాటం గౌడ్, కనకాచారి, బాలయ్య, అంజయ్య, విజయ్, అశోక్, సురేశ్, హన్మంతు, ముత్యాలు, గిరిశంకర్ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించని భవనాలు సీజ్

మిర్యాలగూడ టౌన్, మార్చి 24: పట్టణంలో ఆస్తి పన్నులు బకాయి ఉన్న భవనాలను సోమవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తండ్రి పేరున ఉన్న ఇంటికి రూ.89వేల పన్ను బకాయి ఉండడంతో అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారు. పన్ను బకాయి ఉన్న మినా మహిళా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి సమక్షంలో సీజ్ చేశారు. షాబునగర్‌లో రూ.89,200 బకాయి ఉన్న షాపునకు రెడ్ నోటీసు ఇచ్చారు. టీఎన్‌జీఓస్ దుకాణ సముదాయానికి తాళాలు వేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆస్తిపన్ను రూ.50,71,096 బకాయి ఉండడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు.

షట్టర్ల బిగింపు పనులను త్వరగా పూర్తి చేయాలి : ఏఈ

శాలిగౌరారం, మార్చి 24 : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే రామన్నపేట మండలం పల్లివాడ హెడ్‌వర్క్ వద్ద ఏర్పాటు చేస్తున్న షట్టర్ల బిగింపు పనులను త్వరగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ఏఈ రాములు సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన పనులను పరిశీలించారు. ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన హెడ్‌వర్క్ షట్టర్లు పూర్తిగా ధ్వంసం కావడంతో నీరంతా వృథాగా పోతున్నదని, అందుకే కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకట రమణారెడ్డి ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మునుగోడు, మార్చి 24 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మండల కేంద్రంలో అందించారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి : కలెక్టర్

నల్లగొండ, మార్చి 24: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా ఆమె సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 100 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం), మార్చి24 : మండలంలోని పల్లెర్ల 3వ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మేడి మాధవి, ఆయా ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయం : ఎంఈఓ

నృత్యం చేస్తున్న విద్యార్థులు

మునగాల, మార్చి 24: భారతదేశం విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించిన శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు దేశ సమైఖ్యత, సమగ్రతను కాపాడుతూ ఆచార, సంప్రదాయాలను పరస్పరం గౌరవించుకోవాలని అన్నారు. కాగా, ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూర సైదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నూతన సాంకేతికత వినియోగంపై రైతులను ప్రోత్సహించాలి'

గరిడేపల్లి, మార్చి 24: వ్యవసాయంలో నూతన సాంకేతికత వినియోగంపై రైతులను శాస్త్రవేత్తలు ప్రోత్సహించాలని కేవీకే కంపసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గడ్డిపల్లి కేవీకేలో ఏర్పాటు చేసిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేలా చూడాలన్నారు. ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ఇన్‌చార్జి హెడ్ డి.నరేశ్, శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, ఎ.కిరణ్, ఆదర్శ్, టి.మాధురి, ఎన్.సుగంధి, జిల్లా ఉద్యాన అధికారి ఎం.వినయ్‌కుమార్, యాదాద్రి భువనగిరి డాట్ సెంటర్ కోఆర్డినేటర్ బి.అనిల్‌కుమార్, నాబార్డు డీడీఎం ఎన్.సత్యనారాయణ, ఆర్.రేవతి , హుజూర్‌నగర్ ఏడీఏ ప్రీతంకుమార్, మండల వ్యవసాయాధికారి ఎం.మహేశ్ పాల్గొన్నారు.

'క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి'

అర్వపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

అర్వపల్లి, మార్చి 24: క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి భూక్యా నగేశ్